

① శ్రీ శారదా ప్రసంగములు..

- హిందూ మతాచారము ప్రకారము
పూజ్యులైనవారు తాకిన నీటిని,
కాళ్ళు కడుగు కొనుటకు వాడకూడదు.
- ఎల్లప్పుడు నేదో యొక పని చేయుచుండుట వలన
మనస్సునకును, శరీరమునకును గూడ ఆరోగ్య
కరముగ నుండును.
- నిష్కపటమైన భక్తి గలవారు భగవంతునకు
అత్యంత ప్రియులు; కావుననే మన అంతరాత్మను
వారియందభిమానము.
- జగన్నాథుని రథమునందలి విష్ణువిగ్రహమును
చూచిన వారికి భగవత్సాక్షాత్కారము కలుగునని
హిందూ జన సామాన్యము యొక్క నమ్మకము
- ఆడువారికి శీఘ్రముగా కోపము రాకూడదు.
వారు సహనము నభ్యసింపవలయును. బాల్య
మునందు వారికి తల్లిదండ్రులే రక్షకులు,
యౌవనములో భర్త రక్షకుడుగా నుండును.
సామాన్యముగా ఆడువారికి అభిమానము
ఎక్కువగా నుండును. వారిని కలవరపరచుటకు
ఒక మాటయే చాలును. ఈ రోజులలో మాటల
కేమి కొదువ? కనుక ఇప్పుడు వారు కష్ట
సమయములందు తల్లిదండ్రులను గాని
భర్తలను గాని యెదిరింపక వారికి విధేయు
లై యుండుటకు ప్రయత్నింపవలెను.
- కామినీకాంచనముల రెండిటిని పరిత్యజింపు
డని జనుల నందరిని ఆయన (రామకృష్ణులు)
యెల్లప్పుడు హెచ్చరించుచుండెను. వాదోప
వాదములు చేయుట ఆడువారికి తగదు.
వాదము వలన ఎంతటి బుద్ధిమంతులకును
భగవంతుని గ్రహించుటకు సాధ్యము కాదు.
బ్రహ్మము వాదము వలన తేలెడు విషయమా?
- ఆధ్యాత్మిక బోధను గ్రహించుటకును అభ్యాసకులకును
అర్హత ఉండవలయును.

(2)

28 July जुलाई — సాత్త్విక గుణము వలన లాభములు.

शनिवार Saturday

* సృష్టి సమయమున జనులు సత్త్వగుణ
యుక్తమైన తేజస్సుతో పుట్టిరి. పుట్టినప్పటి
నుండియు వారు జ్ఞానులే. ఈ కారణము వలన,
జగత్తు యొక్క అనిత్య స్వభావమును వారు
9 am వెంటనే గ్రహించి, దానిని పరిత్యజించి, పారమార్థిక
సాధన చేయుచుండెడివారు. మిక్కిలి త్వరితముగా
వారికి ముక్తి లభించుచుండెను. అంత సృష్టి వ్యర్థమై
10 am పోవుచుండెనని సృష్టికర్త గ్రహించెను. ఇట్లు ముక్తి
పొందిన జ్ఞానులు జగన్నాటక నిర్వహణమునకు
పనికి రాకుండిరి. పిమ్మట, భగవంతుడు సృష్టిని
11 am మరల ప్రారంభించి, సత్త్వముతో రజస్తమోగుణము
లను కూడ కలిపెను. ఆయన ఉద్దేశము అపుడు
నెరవేరెను".

12 noon — "భార్యాభర్తలు మత సాధనలను గురించి యేకాభి
ప్రాయులై యున్నచో, ఆధ్యాత్మికాభివృద్ధి వారికి
సులభముగా కలుగును".

1 pm — అవసరమైనచో గురువునకు కూడ మనమేది ధర్మమో
చెప్పవలసినదే. శిష్యులట్లు చేయుటలో దోష
మింత మాత్రమును లేదు. కాని గురువు నందు
2 pm శిష్యునకు అచంచలమైన భక్తి యుండవలెను.
29 గురుని ప్రవర్తన యెట్లున్నను, నాతనియం
रवि - Sun దట్టి భక్తి కలిగి యున్నచో, శిష్యుడు ముక్తిని
సాధింపగలుగును.

— తన యావజ్జీవము నొక మనుష్యుడు భగవత్సాక్షా
త్కారము కొరకె ఎన్ని కఠిన సాధనలను చేసినను
లాభము లేకుండును. కాని మఱియొకరికి ప్రాయకము
గా ఏ కృషియు లేకయే పరమార్థము లభించును.
ఇది భగవంతుని దయపై ఆధారపడి యున్నది.
ఆయన కిష్టమైన వారికి తన దయను ప్రసాదించును.
దైవకృపయే బహుముఖ్యము.

— ప్రేమ లేనిదే భగవంతుడు ప్రసన్నుడు కాజాలడు.

— ఎవరైనను ప్రతి దినము భగవంతుని భగవద్దర్శన
మును బడయగలరా? ప్రతి దినము గాలము

(3)

जुलाई July **30**

सोमवार Monday

వేసిన వెంటనే చేపదొరకునా? ఎన్నిసార్లు
లో ఒకనికి ఆశాభంగము కలుగును.
కనుక సాధకుడు సాధనను సడలించ
వలదు. జపము (భగవన్నామస్మరణము)
9 am వెనుకటి కంటెను ఎక్కువగా చేయుచుండవలెను.

— భగవన్నామమునకును, భగవంతునకును భేద
మేమియు లేదు. ఆరంభదశలో మనస్సేకా
10 am గ్రముగ నిలువలేక పోయినను చివరకు
జయము గాంచుదురు.

— మానవ శరీరమును చూచుచున్నారుగా! ఇది
11 am నేడున్నది, రేపుండదు. ఈ ప్రపంచము దుః
ఖమయము. వేఱొక జన్మమెత్తుటకు జను
లేల కోరి వ్యసనపడవలయును. దాని నైసర్గిక
12 noon బాధల నుండి శరీరము యొక్క ఉనికిని తప్పించు
కొనజాలము. ~~'అమ్మా! హే మల్లా~~

— మన మెల్లప్పుడు పని చేయుచుండవలయును.
1 pm పని లేకుండ మనమెన్నడు నుండరాదు.
సోమరులమై యుండినచో బహువిధము
లైన చెడుతలంపులన్నియు మనస్సులో
2 pm జనియించును. అడవి యేనుగవంటిది
ఈ మనస్సు. అది వాయువేగముతో
పరుగెత్తుచుండును. కనుక మనమెల్ల
3 pm ప్పుడు వివేచన / విచారణ చేయుచుండ
వలయును. భగవత్సాక్షాత్కారమునకై మనము
కష్టపడి సాధన చేయవలయును.

4 pm — ధ్యానము చేయుచుండునప్పుడు కుడి ప్రక్కనుం
డి నాదము వచ్చును. శరీర స్పృహ యున్నప్పుడు
మాత్రమే, ఎడమ ప్రక్క నుండి నాదము వచ్చును.
5 pm కుండలిని శక్తి ఊర్ధ్వముఖమైనపుడు ఈ
సంఘటనలు జరుగును. కుడి ప్రక్కనుండి వచ్చు
నాదమే నిజమైనది. కొంత కాలమునకు మనస్సు
6 pm కరుగును. ఏకాగ్రచిత్తముతో రెండు విధముల
ముక్తినను భగవంతుని ప్రార్థించుట ~~[illegible]~~

31 July जुलाई
मंगलवार Tuesday

(4)
ఇయును, ధ్యానించుటయును, చంచల
మైన మనస్సుతో గంటల కొలది చేయు
జప తపాదుల కంటె చాల మేలు
— శ్రీ రామకృష్ణ గురుదేవులు బహు కఠిన తపస్సు
9 am చేసి మానవకోటి విమోచనకై దానినెల్ల ధారవోసెను.
— "శరీరము వేఱు, ఆత్మ వేఱు. ఆత్మ శరీర
మంతట నిండి యుండును. అందుచేతనే నా కాలు
10 am లోని బాధ నాకు తెలియుచున్నది. ఈ మోకాలు
లో నుండి నా మనస్సును నేను లాగివేయు నెడల
అక్కడ నాకే బాధయు నుండదు.
11 am — మంత్రము వలన శరీరము పావనమగును.
భగవన్నామము ఉచ్చరించుట వలన మానవుడు నిర్మలు
డగును.
12 noon — శరీర శుద్ధి కొరకైనను గురుముఖమున మనము
మంత్రోపదేశము పొందవలెను. చెవిలో మానవ
గురువు మంత్ర ముచ్చరించునే గాని భగవంతుడే
1 pm ఆత్మకు తేజస్సు నిచ్చును. చిత్త శుద్ధి లేనిదే
మనకేమియు లభించదు. సాధకునకు గురు కటా
క్షమును, భగవత్కటాక్షమును, వైష్ణవ కటాక్ష
2 pm మును కూడా కలిగినను, ఒకని దయ లేనిచో
వానికి దుఃఖము సంభవించును. మనస్సే ఆ
యొకడు. సాధకునకు వాని మనస్సు సుము
3 pm ఖముగా నుండవలయును.
— ~~ఈ~~ఈశ్వర కోటులు భగవంతుని యందే
పూర్ణ కామ సిద్ధిని గాంతురు. కనుక వారి
4 pm కెట్టి కోరిక వాంఛ లేనియు నుండవు. ఏవిధమైన
ఫలాపేక్ష లేని దివ్య ప్రేమ, ఆనందమే మాత్రము
న్నను నెవరికిని సాధ్యము కాదు.
5 pm — భగవంతుని శరణు జొచ్చిన వారి విషయము
న విధించిన యాజ్ఞలనే, విధి మార్పు చేయును.
భగవత్సాక్షాత్కారమైన మానవుడెట్టుండును. వారి
6 pm కి తలపై కొమ్ములు మొలచునా? ఇట్టి దేదియు
జరుగదు. అట్టి వారికి నిర్వాణ నిత్య వివేచనా

अगस्त August **1**
बुधवार Wednesday

(5)
శక్తి వికసించి, అపరోక్ష జ్ఞానము కలిగి,
వారు జనన మరణముల కతీతులగుదురు.
పరబ్రహ్మానుభవము కలవారే భగ
వంతుని తెలిసికొనగలరు. ~~మరియొక~~
9 am ~~విధమున~~ అఖండ సచ్చిదానంద అనన్యయుత
లేనిదే భగవంతుడెవరితోనైన సంభాషించు
చుండునా? అట్టి మహోన్నత స్థితిలో మాత్ర
10 am మే భగవంతుని సందర్శించి ఆయనతో
మాటాడి సన్నిహిత సంబంధ మేర్పరుచుకొనుటకు
మానవులకు వీలగును.
11 am — నామరూపములు లేక ఈ ప్రపంచములో వేరేమి
యును లేవు. జడ పదార్థమున్నదను విషయము
ఋజువు చేయుటకు వీలులేదు. కనుక భగవంతుడు
12 noon మున్నగునవేవియు లేవను విషయమే చివరకు
తేలు సారాంశము.
— పరిపూర్ణ జ్ఞానము కలుగనంత వరకు, వేదాంత
1 pm వాద మంతరించదు.
— భగవంతునకు విశేషమైన శక్తి కలదు. ఇచ్ఛా
మాత్రమున భగవంతుడు కావలెనని ప్రపంచము
2 pm ఉత్పన్నమగును, భగవంతుడు వలదనిన అవి
యెల్ల నిర్మూలమగును.
— జపము మరియు పారమార్థిక సాధన: ఈ సాధ
3 pm నల వలన పూర్వార్జిత కర్మ బంధములు తొలగి
పోవును. భగవంతుని యెడల ప్రేమ, భక్తి లేని
యెడల భగవత్సాక్షాత్కారము లభించదు. వీని
4 pm వలన ఇంద్రియ నిగ్రహము కలుగును.
— భగవంతునకును భగవద్భక్తులకు భాగ్యవంతులు
ధనరూపమున సేవ చేయవలెను. పేదలు భగ
5 pm వన్నామ స్మరణ రూపమున భగవంతుని ఆరాధింప
వలయును.
ప్ర: భగవంతుని కొరకు మన కాంక్ష యెట్లు కలుగును?
6 pm జ: నీవట్టి గాఢ వాంఛను బడయగలుగుదువు.
— అంతే భగవంతుని దయ కలదు.

2 — गुरुवार Thursday

(6)

— ఆశవలననే మనిషి శరీరమును విడిచి మఱియొక శరీరమును దాల్చుచున్నాడు. చివరకొక కలకండ పలుకును తినవలయు ననే ఆశయైనను ఉన్నయెడల, అట్టివానికి పునర్జన్మ కలుగును. ఆశను చిన్న విత్తనముతో పోల్చవచ్చును. మఱ్ఱి విత్తనము మిక్కిలి చిన్నది. అందుండి శాఖోపశాఖలుగల పెద్ద వృక్షము పెరుగును. ఒక ఒరలు నుండి తీసి మరియొక ఒరలో తొడగుచుంచునట్లు జీవాత్మ ఒక శరీరమును విడిచి మఱియొక శరీరమును దాల్చును. ఆశలేనివారు కోటికొకరో ఇరువురో మాత్రముందురు. ఆశవలన నూతన శరీరము వచ్చినను, పూర్వ జన్మలలో పుణ్య కార్యములను చేసియున్న యెడల మానవునకు పారమార్థిక జ్ఞానము పూర్తిగ నశింపదు.

— పరమాత్మను పొందుటకైన ప్రయత్నముల విషయములలో కూడ నిజము. ఈ జన్మలో జపమును కఠిన సాధనలను చేసిన యెడల, రాబోవు జన్మలో దీనికంటెను ఎక్కువగా అభివృద్ధి గాంచును.

— భగవంతుడు బాలశిశువు వంటివాడు. అడుగని వారికి ఆ పరమార్థము నొసంగును; మరియొకరెంత అడిగినను వారికి ఈయడు. అది యాతని బాలుని బాల్య విలాసము.

— "నా శరీరమును, మనస్సును భగవన్నామ స్మరణచే పరిశుద్ధము లగుగాక"

— భగవన్నామమును జపించి సార్థకము లగుటకే భగవంతుడు మనకు వేళ్ళ నిచ్చియున్నాడు.

శిష్యుడు:- జీవునకు సత్కర్మకు గాని, దుష్కర్మకు గాని మొట్టమొదటి ప్రేరణ యెచ్చట నుండి వచ్చుచున్నది? ఈ జన్మలోని ప్రేరణకు పూర్వ జన్మలలో చేసిన కర్మలతో కారణమని, ఆ పూర్వపు జన్మలోని ప్రేరణకు దానికి ముందుండిన చేసిన కర్మములతో కారణమని సమాధాన రూపముగా

August **3** — शुक्रवार Friday

(7)

మీకు చెప్పవచ్చును. కాని దీనికి మొదట ఎక్కడ?

అమ్మగారు: భగవంతుని సంకల్పము లేనిదే ఏమియు జరుగదు; గడ్డిపరక కూడ చలింపదు. మంచి కాలము వచ్చినప్పుడు భగవంతుని ధ్యానించవలెనను కోరిక మానవునకు కలుగును; చెడ్డ కాలము వచ్చినప్పుడు దుష్కర్మలను చేయుటకు తగిన సదుపాయములన్నియు వానికి లభించును. భగవత్సంకల్పము ఎట్టిది ఎప్పుడు జరుగవలెనో అది అప్పుడు జరుగుచుండును. మనుష్యుల కర్మలలో దైవసంకల్పము ప్రతిబింబించుచుండును. మన సదుపాయము లన్నియు మన మన కర్మలచే నిర్ణయము చేయబడుచున్నందున, మనము సర్వసమాన భావము కలిగియుండవలయును. ఇది యటులుండ, కర్మలను కర్మలే హరించును. ఎవ్వరు సత్కర్మ చేయుదురో వారి ఆ పుణ్యకర్మలు దుష్కర్మను పోనాడును. ధ్యాన, జప, పారమార్థిక చింతనాదులచే పూర్వ పాపములు నశించును.

— ఆధ్యాత్మికోన్నతిని ఎక్కువగా గాంచిన జీవులు తప్ప మిగిలిన జనులందరు ప్రేత శరీరములో నొక సంవత్సరము వరకు నుందురు. కుమారులు ఆ గతించిన జీవుల సంతృప్తి కొరకు గయలో పిండప్రదానము చేసి తర్పణము విడుతురు. దీని వలన, గతించిన జీవులకు ప్రేత శరీరము నుండి విమోచన కలుగును. తరువాత వారివారి జీవలోకములకు వెళ్ళి, అచట సుఖమో దుఃఖమో కొంత కాల మనుభవించి వారి వారి కోరికలకు అనుగుణమైన మనుష్య జన్మ నెత్తుదురు. మఱి కొందరాలోకములలో నుండియే, మోక్షమును బడయుదురు. ఈ జన్మలో నేదో యొక పుణ్య కార్యమును చేసిన మనుష్యునకు ప్రేతావస్థలో పారమార్థిక జ్ఞానము పూర్తిగా నశింపదు.

– గతించిన జీవులున్న పరిస్థితి బడసి అప్పటు కొంత కాల ముందురనటకు సందేహము లేదు. కాని తరువాత వారు తమతమ పూర్వ వాంఛలను అనుగుణముగా ఈ లోకమున మరల జన్మింతురు. నరజన్మ నెత్తిన తరువాత వారిలో కొందరికి జన్మలోనే ముక్తి లభించును; మరికొందరు వారి వారి కర్మఫలముల ననుభవించుటకు పోన జన్మ నెత్తెదరు. ఈ ప్రపంచ మొక చక్రము వలె గిర గిర తిరుగు చుండును. ఆశలన్నియు ఏ జన్మలో పూర్తిగా తొలగి పోవునో, అదియే మనుష్యులకు తుది పుట్టుక.

– సూక్ష్మ శరీరము గాలితో చేయబడిన శరీరము వంటిది.

– జనులు చాలా జాగ్రత్తగా జీవింపవలయును. ప్రతి కర్మకు ఫలము తప్పక కలుగును. పురుషుని లాడి ఇతరుల ~~అవ~~ నవమాన పరచుట కాని, వారి బాధకు కారణభూతులగుట కాని యెవరికిని మంచిది కాదు.

– కాలక్రమమున భగవంతుడు ఉన్నట్లు కూడ మనకు అనిపించదు. జ్ఞాన వికాసము కలిగిన వారి దేవుల లందరును మాయయని తోచును. సర్వమును కాలములో ఉత్పన్నమై, కాలములోనే అంతమొందును. నిజముగా భగవంతుడు మున్నగు విషయములు జ్ఞానోదయమైన తోడనే మాయమగును. అప్పుడే విశ్వమంతయు నిండియున్నట్లు సాధకు డప్పుడు గ్రహించును. ఇది యథార్థమదియే.

– భక్తుల సంతృప్తి కొరకే వారు నైవేద్య మారగింతురు. ఆ పవిత్ర ప్రసాదము వలన చిత్తశుద్ధి కలుగును. మొట్ట మొదట భగవంతునకు నైవేద్యము చేయకుండ నెవరైన భోజనము చేసిన యెడల వారి అంతఃకరణ అపవిత్రమగును.

– భగవంతుని మనమెంత వరకు ప్రేమించుచున్నాము విషయము కేవలము మన అంతరంగిక భావము మీద పై నాధారపడి యుండును. అన్నిటికిని భగవత్ప్రేమయే ముఖ్యము.

– కావలసినది భగవంతుని దయయే. కనుక జనులు భగవంతుని దయకొఱకు ప్రార్థింపవలెను.

– సాధకులు నది తీరమున గూర్చుని భగవంతుని ప్రార్థింపవలయును. సమీప కాలమున వారు తరింతురు.

– భగవంతుడు కేవలము మనసొంతమే. ఇదియే శాశ్వత సంబంధము. మనకు భగవంతుని యందు గల భక్తి తీవ్రతను బట్టి, మన కాయన సాక్షాత్కారము కలుగుచుండును.

ఈ జాగ్రదవస్థ కూడా స్వప్నమే.

– 'నా భక్తుల అవసాన కాలమందు వారికి నే నండయై నిలువవలెను' అని శ్రీ రామకృష్ణులు చెప్పినారు.

ఆధ్యాత్మికముగా తానెంత యభివృద్ధిని గాంచెనో, తనకెంత జ్ఞానమును, భగవత్సాన్నిధ్యము కలిగెనో యే మనుష్యునకైనను వాని యంతరాత్మయే చెప్పును.

– తప్పక క్రమక్రమముగా మాయా బంధములను ఛేదించివైచుకొని, నిర్వాణమును చూరగొని వారు భగవంతునిలో నైక్యమగుదురు. ఈ శరీరమునకు ఆశలే కారణములు. ఇందుకు సందేహములు యుండదు. ఆశాలేశము లేనిచో శరీరము జీవించియుండ జాలదు. ఆశలు పూర్తిగా నశించిన మానవునకు సర్వము సమాప్తము కానున్నదని అర్థము.

– దేవతలును, అమరులును ఎంతటి వారైనను ఈ భూమి పై మరల జన్మించు చున్నారు; సూక్ష్మ శరీరములతో వారాహారమును తినలేరు. మాటలాడలేరు. కనుక ఆస్థితిలో వారు చాలా కాలము జీవింప జాలరు.

– యమలోకము, సత్యలోకము, ధ్రువలోకము మున్నగు వేర్వేరు పరలోకములు కలవు.

(10) – భగవంతుని సేవ చేయుచుందాము (ఒకటొర గలవారు). రెండవ తరగతివారు యుగములకొలది ధ్యాన నిమగ్నులై ఉందురు.

– నిర్వాణ సిద్ధియైన తర్వాత కూడా ఈశ్వర కోటి తన మనస్సును అనిర్వచనీయ స్థితి నుండి తిరిగి క్రిందకు తీసుకొని వచ్చి సామాన్య ప్రపంచ జ్ఞానావస్థను మరలింపగలడు.

– ఆసలను విడువగలిగినచో ఈ సృష్టియే అంతమొంది యుండును. ఆసలనందరును విడువలేరు కనుకనే సృష్టి జరుగుచున్నది. ఆసలు కలవారు మరల మరల జన్మమెత్తుచుందురు.

– జనన మరణముల నుండి ముక్తి, ఆశాతీతము కూడ తీనప్పుడు మాత్రమే, సుసాధ్యము. ఆశ యను మంటిన సుక్కుచో, దీనివలనను లాభము లేదు. ఎవరికైనను భూమియందె నేటిది కడసారి పుట్టుక యైనను, అట్టి మానవ వ్యక్తి ఆసలను విడనాడని యెడల, ఏమి లాభము?

– ఈ మూడు ప్రపంచముల సర్వజ్ఞుడై యుండగల వాడొక్క భగవంతుడే.

– భగవంతునిది శిశు స్వభావము. కొంత మంది అడిగినను వారికీయడు. మరి కొందరడుగక పోయినను తీసుకొమ్మని వారికిచ్చును. ఇట్లిచ్చునది బహుశః వారి వారి పూర్వ జన్మలలో పుణ్య కార్యము లెన్నియో చేసియుందురు. అందు చేత వారు భగవదనుగ్రహమునకు పాత్రులైరి. సర్వము మానవుల పురాకృత కర్మపై నాధారపడియున్నది. కర్మ అంతమొందిన వారికి భగవత్సాక్షాత్కారము కలుగును. అదియే వారి కడపటి జన్మము.

– భగవన్నామము స్మరించు వారెన్నటికి బాధపడరు. ధ్యానమే వారి భూషణము.

– శరీర త్యాగము పొందుటకు ముందు మనసున గల ప్రధాన భావమును బట్టి జీవుని మరణాంతర స్థితి ఏర్పడును.

(11) – భక్తులకు నేను మంత్రోపదేశము చేయునప్పుడు వారి పాపముల నేను భరింతును. అట్టి సమయమున, "ఈ శరీర మిట్టి వాటిని పొందవలసినదే; వారి సర్వమును గ్రహింతును గాక!" అని తలంచుచుందును.

– పారమార్థిక విషయములలో సాధకుడు విశ్వాసము కలిగి యుండవలెను.

– దైవము వస్తువొకటి యున్నదను దృఢ విశ్వాసము మానవునకున్నచో, అతడెన్నడైన సంసారములో మునుగగలడా?"

– కర్మఫలమనుభవింపక తప్పదు. కాని భగవన్నామ స్మరణవలన దాని తీవ్రతను నీవు తగ్గించుకొన వచ్చును. నాగలి చాలంత పెద్దదైన గాయము కలుగవలసియుండిన యెడల అది సూది గ్రుచ్చుకొని బాధపడెదవు. జపతపములచే కర్మఫలమును చాలవరకు నిర్మూలించవచ్చును. పావన భగవన్నామ స్మరణ కర్మఫలముల తీవ్రతను తగ్గించును.

– మనస్సు బహు ముఖ్యము. శుచిగ నున్నట్లు కాని, అశుచిగా నున్నట్లు కాని యెవరికైనా మనస్సు నందే తోచుచుండును. దోష ప్రాకృతమైన మనస్సు కలవాడే యితరుల దోషములను చూడగలుగును. ఇతరుల దోషము లెన్నుట వలన వారికెన్నడైన నేమైనా సంభవించునా?

– నిర్మల మగు మనస్సు గలవారికి సర్వమును నిర్మలముగనే కనపడును. పూర్వ జన్మమందు పారమార్థిక సాధనలను చాల కఠిన నియమముల నాచరించిన వారికి మాత్రమే పుట్టుకతో పవిత్రమైన అంతఃకరణ కలుగును.

– "తరుణమున ప్రార్థన చేయువాడే నిజముగ స్నేహితుడు. తరుణము మించిన తర్వాత 'అయ్యో' యని యెంత విలపించిన నేమి లాభము.

"భగవంతుని విషయమై యథార్థ జ్ఞాన
ము తెలిసికొనినచో తప్ప, పరమసత్య
ము గురించిన జ్ఞానము పడయుట
కెవరికైనా సాధ్యమగునా?

- భగవంతుని పాద పద్మములకు శరణాగతులైన
వారికి ముక్తి లభించునను మాట నిజమే. కాని
జగదీశ్వరునకు ఆత్మార్పణము చేసికొనని వారి
విషయమును, మతాంతరుల విషయమును
దేవుడు చూచుకొనును. కాశీ నగర మంతయు పరంజ్యోతి
ర్మయము. ఇచ్చట జీవించు సమస్త జంతువులకును
పురుషులకు కూడా దివ్యప్రజ్ఞ కలదు. భక్తుడైనను,
నాస్తికుడైనను, మతాంతరుడైనను, చివరకు కేటుకైన
నను సరే, ఇచ్చట మరణించిన ప్రతి జీవికి తప్పక
ముక్తి కలుగును.

- మహాత్ముల మాటల యందు నమ్మకము లేకున్నచో,
జీవిత శాంతిగల దేమున్నది? మహాత్ములు సాధు
సత్పురుషులును నడచిన మార్గము కాక వేరొక మార్గ
మింకేమి కలదు.

- ఈ కలియుగమున కేవలము సత్యము నాశ్ర
యించినవారికే భగవత్సాక్షాత్కారము లభించును.
"సత్యమును తప్ప నితర మెన్నడును పలుకని
మానవుడు భగవంతుని ఒడిలో పరుండి యున్నాడు".

- భగవంతుడే మన తల్లియును, తండ్రియును.
"భగవంతుడే మన తల్లియు తండ్రియు నగుచున్నాడు"
గురుదేవులను ధ్యానించు వారికి సర్వదివ్యానుభూతులు
కలుగును. నన్ను స్మరించువారికి అన్నవస్త్రముల లోటు
ఉండదు. వారికెట్టి లేమియు కలుగదు. వారిని
స్మరించువారికి సమస్త కష్టములును తొలగి
పోవును. శ్రీవారి భక్తులందరు నెంత సుఖముగా ను
న్నారో నీవు చూచుచుంటివి కదా?

- శ్రాద్ధ కర్మ సమయమున పెట్టబడు అన్నము తినుట
తగదు. పారమార్థిక జీవితమున కది హానికరము.
నీవు తినునదెల్ల ముట్టు మొదట భగవంతునకు

నివేదన కావలెను. ఇట్టి నైవేద్యము కాని
అన్నము నెవరును భుజింపకూడదు. మనము
తిను అన్నము బట్టియే, మన రక్తము
కూడ నుండును. నిర్మలమైన యాహారము
నుండి నిర్మలమైన రక్తము, మనస్సు, బలమును
కలుగును. చిత్తశుద్ధియున్నచో ప్రేమ భక్తి లభించును.

- భగవదర్పితమైన శ్రాద్ధాహారమును భక్తులు భుజింపవచ్చును.

- మెల్ల మెల్లగా మనకేది అలవడును. ఈ జన్మలో కొంత
ముగిసిన, రాబోవు జన్మలో కొంత మిగులవగను—
ఈ రీతిని మీరభివృద్ధి గాంతురు. శరీరము మాత్ర
మే మారుచుండును; ఆత్మ యున్ననో, యెల్లప్పుడు
నొక్కరీతి నుండును.

- ఒకానొక వ్యాధికి అవసరమైన ప్రాయశ్చిత్తము చేసి
కొనకుండ దాని వలన నే మానవుడైనను మరణించు
నెడల వానికి రాబోవు జన్మలో అదే వ్యాధి సంప్రాప్త
మగును., చనిపోవునపుడు సన్యాసి భగవన్నామము
ను స్మరించును గనుక, నతనికి మోక్షము లభించును.

- ఒక మనుష్యుడు కుటుంబములో తన కర్మఫల
విశేషము వలన మరల పుట్టి చచ్చుచుండును.

- మనస్సెన్నటికిని నిర్మలము కాదు. అపరిశుద్ధమైన
మనస్సు, సులభముగా నిర్మలము కాదు.

- జ్ఞాని పునర్జన్మ కెప్పుడైనా భయపడునా? అతడే
పాపమును చేయుడు. నిరంతరము భయగ్రస్తు
డగువాడు అజ్ఞాని. వాడే బంధములలో చిక్కు
పడి పాపకళంకము నొందును. కోటి కోటి జన్మల
వరకు అనంతమైన దుఃఖములను, బాధలను
అనుభవించి, చిట్టచివరకు భగవంతునే కాంక్షించును.

- మానవ జన్మలో నెట్టి సుఖమును లేదు. ఈ లోకము
తరచు నిజముగా దుఃఖమయము. ఇచట సుఖము
ననది నామ మాత్రమే.

- సర్వవిశ్వాంతర్యామియగు భగవంతుని ప్రార్థిం
పుము. తన యమోఘాశీర్వాదము లొందుటకై
నీకనుగ్రహించును

(14)

– అనంతమగు ఈ సృష్టి అంతయు
భగవంతునిదే. నన్ను భగవంతుని ప్రార్థిం
పనిచో వానికేమి తెలియు? భగవంతుని
వలపెట్టునైన వలపెట్టని వారెందరో
9 am యున్నారు. నీ వారలనిని స్మరింపనిచో నీవేదుర
దృష్టవంతుడవు. వాని మాయచే జనులు వానిని
మరచియున్నారు. "వారు బానిసలైయున్నారు; వారి
10 am నిలో యుండనిమ్ము" అని వారిని చూచి భగవంతుడు
జాలిపడుచుండును.

– నీరు నేలకు ప్రవహించుట నీటి స్వభావము; కాని
11 am సూర్యుని కిరణములు నీటి నాకసము వైపునకు
లేపి తీసికొనిపోవును. ఇట్లే మనస్సు సహజ
మునా లక్ష్య విషయములపై, భోగ్య పదార్థము
12 noon లపై పోవుచుండును; కాని భగవంతుని దయ
యున్నచో మనస్సు మహోన్నత విషయములపై
పోగలుచుండును."

1 pm – "ధైర్యము విజయాధిక ప్రార్థించుచుండుము. కాల
క్రమమున సర్వము ప్రాప్తించును. పూర్వకాలమున
మునులును, ఋషులు ఎన్ని యుగములు భగవంతుని
2 pm నికొరకు తపస్సు చేసినను, కృతార్థులు కాలేదే!
12 ఒక క్షణములో నేను భగవంతుడు ప్రత్యక్షమగు
रवि-Sun నను కోరుచున్నావా? ఈ జన్మలో కాకున్న
రాబోవు జన్మలోనో, ఆ జన్మలో కాకున్న దాని
తరువాతి జన్మలోనో నీ మనోరథము ఫలించును.
భగవంతుడు ప్రత్యక్షమగుట అంత సులభమా?
కాని యీనాటి ప్రయత్నములు సులభమార్గమును
కనబరచి యుండుటచే, భగవత్సాక్షాత్కారము
ఋజువుటకు అందరకును సాధ్యమగును" అని
అమ్మ నా తో చెప్పిరి.

– "నిరంతరాయంగ కరములను ధ్యాన వేళ సాధ్యము
కాదా? వారెల భగవంతుని పూజ జాలరు?
పరిశుద్ధాలయాల జపము చేయునప్పుడు
భగవంతుని పావన నామము తమలో పలుకునుండి

(15)

దానంతటుండి పాలాళ గంగవలె పొంగి
వచ్చుచున్నట్లు వారికి తోచును. నామ
స్మరణ కొరకు వారెట్టి ప్రయాస గాని
పడరు. నియమిత కాలములందు
9 am బద్ధకమును వదలిపెట్టి, యిల్లలను ధ్యాన
జపములను చేయవలయును.

– వార్ధక్యములో శరీరము బలహీనమగును.
10 am మనస్సునకు పటుత్వము తగ్గును. అట్టి
సమయమున నేమైన చేయుటకు సాధ్యపడునా?
మన మధ్యమునందలి కాలసమ్మానములు చిన్న తనమునందే
11 am యమమున మనస్సు భగవంతుని వైపునకు
మరల్చుచుండుట ఉత్తమము. సమంజసము.
అందుకిదియే వారికి సరియైన కాలము. (కౌమారము)
12 noon నాయనా! యవ్వనిష్ఠ పూజ మొదలగు వాటి
నిప్పుడే యభ్యసింపుము. కొంతకాలమైన
తరువాత నిది సాధ్యమగునా? సాధింపవలసిక
1 pm చెల్లు ఇప్పుడే సాధింపుము. ఇదియే సరియైన
కాలము"

– ప్రతి దినము భగవన్నామము పఠనైన లేక
2 pm యిరువది వేల సారులు లక్ష్యరించిన యెడల
మనస్సు స్థిరముగానిలుచును. ~~సాధన~~
ఇది సాక్షాత్ భగవల్లన ప్రమాణించబడినది. మొట్టమొ
3 pm దలు జనులు దీని నభ్యసించు టాము త్వర
ఉలి కాని చో లాభము కనుపడ లేదని చెప్పు
కొనవచ్చును. కొంత భక్తితో వారు జపము
4 pm నభ్యసింప వలయును. కాని వారేమియు చేయక
"నేమేల కృతార్థులము కాలేదు" అని పలు
క్తుచుందురు.

5 pm – భగవన్నామమును నియమితముగు లెక్కగా
జపమాలలతోనో, వ్రేళ్ళపైననో, మానసికముగనో
యభ్యసించుట వలన మనస్సు భగవంతుని వైపు
6 pm నకు మరలును. సమాజముగా మనస్సు పలుకో
వలపరుగులెత్తుచుండును. అది యీ సాధన

వలన భగవంతుని వైపునకు చేరుకొనును.
భగవన్నామము ఉచ్చరించుచుండగా
సాధకుడు తన ఇష్ట దైవస్వరూపము
ను చూచుచున్నట్లు ఊహించినంత జప
మాగిపోవును. ధ్యానమునందు కృతార్థు
డగును వానికి సర్వము లభించును. స్వభావసిద్ధము
గా మనస్సు నిలుకడ లేని వస్తువు. అందుకే
మనస్సును స్థిరముగా నిలుపుటకై, ఆరంభ
మందు కొంచెముగా శ్వాసను నిగ్రహించుచు
సాధకుడు ధ్యానమభ్యసింపవలెను. ఇది మనస్సు
నిశ్చలముగా నుండుటకు తోడ్పడును. కాని
దీని నెవరైన మితము తప్పి చేసిన యెడల
మెదడునకు వేడి హెచ్చును. భగవద్దర్శన
మును గూర్చి కాని, ధ్యానమును గూర్చి కాని
నీవు సంభాషించవచ్చును గాని, మనస్సే సర్వము
అను విషయమును మరువకుము. మనస్సు
స్థిరముగా నిలుచుచో, సాధకునకు సర్వము
లభించును.

"మానవులు భగవంతుని మఱచుటెంతయో
సమాజము తమకు అవసరము కలిగినప్పుడెల్ల
భగవంతుడే భూమిపై అవతరించి, వారి
సాధనను చేసి ముక్తి మార్గమును తెఱచును.
భగవంతుడీసారి బ్రాహ్మణాదర్శమును, లోకము
నకు ప్రదర్శించెను"

అపూర్వ మాతృభక్తి:-

తొమ్మిది నెలలు మోసి కని, పెంచిన తల్లిని పోషించి, సేవించు
టయే ప్రతి బిడ్డ బాధ్యత. జీవితమున అభ్యున్నతిని
పొందుటకు దేవభక్తి, గురుభక్తి, మాతృభక్తి, పితృభక్తి
కలిగియుండవలెను.